# శ్రీ నాన్న చాలీసా

జిన్నూరు వాసా నాన్న శివా జగతికి మూలం నీవే శివా

అరుణాచల రమణవతారం నీలో సృష్టివ్యవహారం

త్రిమూర్తి రూపా శ్రీ నాన్నా కరుణించి మము కాపాడోయి

దర్శన మీయగ రావయ్యా ముక్తికి మార్గము చూపుమయా

ధవళ వస్త్రములు ధరియించి భక్తుల సెల్ల ప్రేమించి

రమణ సన్నిధి నీడలో సద్గురునాన్న రూపములో

కలియుగమందున వెలిసితివి ప్రేమ కరుణ పంచితివి

జిన్నూరు గ్రామం నీవాసం భక్తులమదిలో నీ రూపం

కలలో రమణుని కలుసుకొని రమణ తత్వమును తెలుసుకొని

అరుణాచలము వెళ్ళితివి రమణ వ్యాప్తినీ చేసితివి

వెలిగించావు జ్యోతులను మా అందరి హృదయములందు

అచ్చెరువొందెను జిన్నూరు మీ జ్ఞాన బోధనలను గాంచి

భక్తులు చేసెను మీ సేవ ప్రతిఫలమిచ్చావో నాన్నా

చీకటి లోకం తొలగించి శాంతి లోకము పంపితివి

మానవులందరిని ప్రేమించి నీ ప్రేమతో వారిని కదిలించి

జీవులపైన మమకారము చిత్రమయా నీ వ్యవహారము

నీ ద్వారములో నిలిచితిని నిన్నే నిత్యము కొలిచితిని

అభయమునిచ్చి బ్రోవుమయా ఓ నాన్నీశా  దయామయా

ధన్యము జిన్నూరు గ్రామం నీలో నిలిచెను శ్రీ నాన్న

నీ కరుణామయ చూపులకు నశించిపోవును పాపములు

కోరికలే దుఃఖ కారణమని, దుఃఖ నివారణకు మార్గముందని

సిద్ధార్థుడు బుద్ధుడైన పైనాన్ని విశదపర్చిన జ్ఞానమూర్తివి

కైలాసములో ఉన్న శివుడే నీ హృదయములో కొలువు ఉన్నాడనీ

కామక్రోధములను వదలమని శాంతి తత్వమును బోధించితివి.

((జిన్నూరువాసా))

జ్ఞాన నేత్రాలతో మము గాంచితివి భక్తులను నీవు బ్రోచితివి

అజ్ఞానమును అంతముచేసి కాపాడితివి జనులందరిని

క్రీగంటి చూపుతో కన్నీళ్ళను కరిగించి కరుణామయుడిగా వెలిగితివి

కూపస్థమండూకాలను సైతం సాగరతీరము చేర్చితివి.

కరుణాసింధూ కరుణించు మాపై కరుణ కురిపించు

సర్వము నీకే అర్పితము పెంచుము భక్తి భావమును

కొందరికేమో రాముడిగా మరికొందరికేమో కృష్ణుడిగా

రమణుడై మా అందరికి దర్శనమిచ్చిన శ్రీ నాన్న!

భక్తుల పాలిటి పెన్నిధిగా రాజాయమ్మకు తనయుడిగా

విద్యార్థులకు, వృద్ధులకు అండా దండా నీవేగా

అరుణాచలుని ఆశీస్సులను జనులందరికి పంచితివి

ఆత్మబంధువై మా అందరికి ప్రేమను పంచిన శ్రీ నాన్నా!

రేయి పగలు నీ ధ్యానం నిత్యం నీ ప్రవచనాపఠనం

భక్తితో చేయండి ధ్యానము లభించును ముక్తికి మార్గం

సద్గురు నీ ప్రవచనాలు నాన్నా మాకవి వేదాలు

శరణని వచ్చిన భక్తులను కాపాడి నీవు బ్రోచితివి

అందరిలోన నీ రూపం నీ కరుణ అతిశక్తిమయం

ఓ నాన్నా మేము మూఢులము ఒసగుమయా జ్ఞానమును

భక్తికి నీవేనయా మూలం నాన్నా మేము సేవకులం

నాన్న నామము తలచెదము నిత్యము నాన్నను కొలిచెదము.

భక్తిభావన తెలుసుకొని నాన్నను మదిలో నిలుపుకొని

చిత్తముతో శ్రీ నాన్న ధ్యానము చేయండి ప్రతినిత్యము

నాన్న చెప్పిన ప్రవచనాలు నివారించును బాధలను

సమాధి నుండి శ్రీ నాన్న భక్తులను కాపాడేనోయ్

మన ప్రశ్నలకు జవాబులు తెలుపును నాన్న బోధనలు

వినండి లేక చదవండి శ్రీ నాన్న సత్యము చూడండి

సత్సంగమమును చేయండి శ్రీ నాన్న అనుగ్రహమును పొందండి

బేధ భావనను మానండి శ్రీ నాన్నే మన సద్గురువండి

వందనమయ్యా రమణేశా ఆపద్బాంధవ నాన్నీసా

మా పాపములు కడతేర్చు మామది కోరిక నెరవేర్చు

కరుణామూర్తి ఓ నాన్నా కరుణతో మము దయచూడుమయా

మా మనస్సే నీ మందిరం మా హృదయమే నీకు నైవేద్యం

((జిన్నూరువాసా))